
గురువులు

సాయి బాబా

సాయి సచ్చరిత్రములోని లేనివి ఏవి?


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్ధం మహానుభావులైన **తెలుగు భక్తి** వెబ్ సైట్ వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్(http://www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **తెలుగు భక్తి** వారి వెబ్ సైట్: http://www.telugubhakti.com/
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

తెలుగు భక్తి వారి వెబ్ సైట్:

http://www.telugubhakti.com/



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీసాయి సచ్చరిత్రములోని లేనివి ఏవి?

- కోటంరాజు శ్రీనివాసరావు

శ్రీసాయి సచ్చరిత్రములోని లేనివి ఏవి?

అధ్యాయం 1

ఓ సాయి! నీ కథలయందు శ్రద్ధను కలుగజేయుము. నీ కథలను చదువువారికి, వినువారికి వానిని గ్రహించే శక్తి ప్రసరింపజేయుము. నీ కథలను వినునప్పుడు వారి కుటుంబములకు సాత్విక భావములు, శరీరములు చెమరించి, వారికి కన్నీళ్ళు కంటిలో నిండి, ప్రాణము మరియు మనస్సు స్థిరపరచునట్లు చేసి, వారికి ఏకాగ్రత కల్గించి, వారిలో గల వైషమ్యములు, తర తమ భేదములు నిష్క్రమించునట్లు చేయుము అని ప్రతి సాయిభక్తుడు లేదా సాయిభక్తుడు కానివారైనను "శ్రీసాయి సచ్చిరిత్రము" చదువవలెననే కాంక్ష వున్నవారు ఆ సచ్చరిత్రము ప్రారంభింపక ముందు ఆర్తితో సాయి అనుమతిని కోరవలెను. దేనిపై అనుమతి అంటే :

1. శ్రద్ధ కలగాలని ;
2. చదివిన దానిని గ్రహించే శక్తి కల్గాలని ;
3. సాత్త్వికభావములు కలుగాలని ;
4. లీనమై చదివి, శరీరము చెమరించాలని ;
5. కళ్ళు ఆనందభాష్పాలతో నిండాలని ;
6. ఏకాగ్రత కుదరాలని ;
7. గగుర్బాటు కలగాలని ;
8. వారిలో నున్న వైషమ్యాలు, తర తమ భేదములు నిష్క్రమించాలని..

మరి ఇన్ని పొందాలంటే సాయి అనుగ్రహము కల్గాలి. శ్రీసాయి కటాక్షం కలిగినప్పుడు శ్రీ సాయి కథలపై శ్రద్ధ కలుగుతుంది. ఆ కథల సారాంశమును గ్రహించే శక్తి కలుగుతుంది. తత్ఫలితముగా సాత్విక భావములు ఏర్పడుతాయి. మనస్సు స్థిరపడి, ఏకాగ్రత కలుగుతుంది. చదివిన వారిలో నున్న వైషమ్యాలు, తర తమ భేదములు నిష్క్రమిస్తాయి. అట్లుగాక సాయిని ఆర్తితో అనుమతిని కోరకుండా శ్రీసాయిసచ్చరిత్రను ప్రారంభించినచో ఏమి అర్థం గాక, ఎటువంటి అనుభూతి లేక వుండిపోయెదరు. తద్వారా విమర్శ చేయుట ప్రారంభమవుతుంది.

"సద్గురువుల చరిత్రలు అర్థం చేసుకోవలెనంటే మన జీవితం సరిపోదు. కేవలం వారి అనుమతి పొందిన పిదప చరితమును చదివినచో సద్గురువు కటాక్షము ఎనలేని అనుభూతి పొంది, చెప్పలేని ఆనందం కలుగుతుంది. ఇది అక్షర సత్యం".

శ్రీసాయి సచ్చరిత్రను సాయి అనుమతిని తీసుకుని చదివినచో, శ్రీ సాయి సకల దేవతాస్వరూపుడని తెలుస్తుంది. సకల శాస్త్రములు, జ్ఞానరత్నములు, వేదవేదాంతములు, సకల పురాణములు మొదలగున్నవి

ఎన్నో అవి అన్ని శ్రీసాయి సచ్చరిత్రములో కనబడుతాయి. కాని మనకు చూసే శక్తి ఆ పరమాత్మ సాయి ప్రసరించినప్పుడు మాత్రమే సుమా సాయి కటాక్షం కలుగవలెనంటే ప్రతివారికి సాయిపై భక్తి, ప్రేమ మరియు విశ్వాసము కలుగవలెను. అంబాడేకర్ అనే సాయిభక్తుడు సాయి యందు నమ్మకము వుంచుటచే భక్తి దృఢమయ్యెను. తద్వారా సాయి ఆశీర్వాదములను పొంది జ్యోతిష్యశాస్త్రము చదివి అందులో ప్రావీణ్యము పొంది తద్వారా అంబాడేకర్ తన పరిస్థితి బాగుచేసికొనెను. దీని ద్వారా సాయికి తెలియని శాస్త్రములు ఏవి? ఏమీ లేవు. అన్ని తెలిసినవారు శ్రీసాయి. ఏమి తెలియనివాళ్ళం మనం. అంబాడేకర్ శ్రీసాయిని నమ్ముకొని భక్తి వుంచారు కనుకనే సాయిని ఆర్తితో కొలచి అనుమతిని కోరినాడు. కనుకనే శ్రీసాయికి సంపూర్ణంగా తెలిసిన జ్యోతిష్య శాస్త్రమును తన భక్తుడైన అంబాడేకర్‌కి చదివేటట్లు చేసి శ్రీ సాయి అనుగ్రహముచే జ్యోతిష్యంలో ప్రావీణ్యతను కలుగజేసారు శ్రీసాయి.

శ్రీ సాయి భగవంతుడని, సకల శాస్త్రములు శ్రీసాయికి తెలుసునని దీని ద్వారా అర్థం అయింది.

అధ్యాయం 2

ఒక కోరిక నెఱవేరుటకో గాని మరి ఏ ఇతర ప్రతిఫలాన్ని ఆశించుటకోగాని శ్రీసాయిసచ్చరిత్రము చదువుట వలన లభించునని అనుకోవద్దు. నిజమే! భగవంతుడు చాలా దయామయుడు, తన భక్తుల కోరికలను ఇట్టే తీర్చెదరు. ఒక్క శ్రీ సాయిసచ్చరిత్రయే కాదు, మరే ఇతర గ్రంధములైనను ఏ భక్తుడు ఐతే ఒక కోరికను కోరి పారాయణం చేసెదరో, పారాయణం ముగిసిన పిదప ఏదో ఒక రోజున తను కోరిన కోరిక నెఱవేరుతుంది. కారణం పరమాత్మ కరుణామయుడు. నీవు కోరికను కోరావు కనుక కోర్కెను తీర్చాడు. అదే కోరని భక్తుడు సంగతిని పరిశీలిస్తే, ఆ భక్తుడు పారాయణం ముగిసిన పిదప తాను ఎన్నో జ్ఞాన రత్నములను ఆ పవిత్ర గ్రంథములనుండి తీసుకొనగలరు. అటువంటి భక్తులకు భక్తి, ప్రేమ మరియు విశ్వాసం తాను నమ్ముకున్న పరమాత్మపై దృఢముగా వుండాలి. ఏ కోరికను కోరకున్నను తాను పఠించిన చరితములనుండి గొప్ప గొప్ప విషయముల ద్వారా పరమాత్మ అనుగ్రహము వలన తెలుసుకొని వారి పారమార్థిక ప్రగతి శీఘ్రమగుట దృఢపడుచుండెను. అలాంటి జ్ఞానరత్నములు ఎన్నెన్నో శ్రీసాయిసచ్చరిత్రములో చదివిన కొద్దీ లభ్యమగును. అలాంటివి లభ్యము కావాలెనన్న శ్రీసాయిని ఆర్తితో, ప్రేమతో, భక్తితో మరియు సాయిపై దృఢవిశ్వాసము నుంచిన ఆ కరుణ సాయి అనుమతి ఇవ్వుటచే ఆ జ్ఞానరత్నములు తెలుసుకొని వారి పారమార్థిక ప్రగతి శీఘ్రమగును.

దీనికి నిదర్శనముగా శ్రీ సాయి మహాసమాధి చెందునాటికి వారి వద్ద 7 రూపాయలు మాత్రమే వారి చెంత మిగిలెను. శ్రీసాయి తన భక్తుడైన నానాసాహెబ్ చందోర్కరుతో తన ఆస్తి అంతయు ఒక కౌపీనము, ఒక విడిగుడ్డ, ఒక కఫనీ, ఒక తంబిరేలు గ్లాసు అని అయినప్పటికి భక్తులు అనవసరమైన, విలువైన వస్తువులు తెచ్చుచున్నారని అనుచుండెడివారు. ఈ సంఘటన పరిశీలించిన శ్రీ సాయికి ఏమీ అవసరము లేదనియు, వారు ఫకీరు మరియు దయాళుడు. భక్తుల ఇష్టానుగుణంగా మరలువారు. వారి కోర్కెలను కాదనక వారి కొరకు ఇష్టము లేనివి కూడా భరించేవారు. అటువంటి ఆ పరమాత్మ సాయి తన భక్తులు ఏదైనొక కోరికను కోరి, శ్రీసాయి సచ్చరిత్ర పారాయణం మొదలుపెట్టినప్పుడు ఆ భక్తుని కోరికను

ఎందుకు తీర్చడు? తప్పక నెరవేరుస్తారు. ఆ కరుణ సాయి, వారి భక్తులు సంతోషం కోసం సప్తాహం (పారాయణం) చేసిన, ఉపవాసం చేసిన, కానుకలు సమర్పించిన భరిస్తారు ఆ ప్రేమ సాయి.

ఐతే సాయి ఫకీరు కదా! వారు మహాసమాధి చెందునాటికి వారి వద్ద 7 రూపాయలు మాత్రమే వారి చెంత మిగిలెనని పైన చెప్పాము. మరి ఆ ఫకీరుకి ధనంతో పని ఏమియని సందేహము కలుగవచ్చును. నిజమే శ్రీసాయి వారి వద్దకు వచ్చిన భక్తుల నుండి దక్షిణ అడిగేవారు పరమాత్మ శ్రీసాయి. కానీ ఆ ధనము నంతయు వచ్చిన రోజే అందరికి పంచి పెట్టేవారు ఆ ప్రేమ సాయి.

వారి దక్షిణ ఈ రకంగా వుండేది.

1. సాయి అందరిని దక్షిణ అడుగువారు కాదు.

2. అడుగకుండా ఇస్తే పుచ్చుకొనెడివారు కారు.

3. కొంతమంది భక్తులనే దక్షిణ అడుగుచుండెడివారు.

4. అడిగినచో ఇచ్చెదను అనుకొనిన వారిని ముట్టుకునేవారు కాదు.

5. అడిగినను ఇవ్వని వారిపై సాయి కోపించి యుండలేదు.

6. ఎవరి ద్వారా నైనా భక్తులు దక్షిణ పంపినచో, దానిని తెచ్చినవారు మరిచినను వారికి దానిని జ్ఞప్తికి తెచ్చేవారు బాబా.

7. చెల్లించిన దక్షిణ నుంచి కొన్ని రూపాయలు తిరిగి ఇచ్చి పూజలో పెట్టుకొనమనెడి వారు. కారణం ఆ భక్తుని యోగక్షేమం కొరకే.

8. అనుకొనిన దానికన్నా ఎక్కువ ఇచ్చినచో కావలసిన దానిని మాత్రమే స్వీకరించేవారు.

ఒకసారి పై విషయములన్ని గ్రహిస్తే శ్రీసాయికి అసలు ధనంతో పనిలేదు. ఆ దక్షిణ దానము చేయువారి మేలుకొఱకే తప్ప శ్రీసాయి కొఱకు కానే కాదు. అసలు దక్షిణ అంటే ఒక డబ్బు రూపేనా ఇచ్చెడిది కాదని శ్రీసాయి ఉద్దేశ్యం. దీనికి నిదర్శనం తర్‌ఖడ్ అను శ్రీసాయి భక్తుని భార్య ఒకసారి దర్బారులో వున్నప్పుడు శ్రీసాయి ఆరు రూపాయలు దక్షిణ యిమ్మని అడిగెను. అప్పుడు ఆమె వద్ద ఆ 6 రూపాయలు లేకుండెను. దానికి ఎంతో ఆమె విచారించెను. కాని శ్రీ సాయి అడిగిన ఆ 6 రూపాయలు నాణెములలో లేదా నోట్లు కావు. ఆరు శత్రువులైన కామ, క్రోధ, మోహ, లోభ, మద, మాత్సర్యాదులను మాత్రమే. అవి పూర్తిగా సమర్పించవలెనని ఆ జ్ఞానసాయి ఉద్దేశం.

శ్రీ సాయి దక్షిణ అడుగుటకు గల కారణం మన పారమార్థికమునకు ఆటంకములు రెండే రెండు

1. స్త్రీ

2. ధనము

కావుననే శ్రీ సాయి ఈ రెండు సంస్థలను దక్షిణ మరియు రాధాకృష్ణమాయి రూపేనా

నియమించినారు. ఈ రెండు ఎంత వరకు విడిచిపెట్టిరో పరీక్షించుటకై సాయి వీనిని నియమించెను. భక్తులు రాగానే దక్షిణ అడిగి, రాధాకృష్ణమాయి బడికి పంపేవారు శ్రీ సాయి. ఈ రెండు పరీక్షలలో కాంత మరియు కనకం యందు అభిమానం పోయినచో శ్రీసాయి వారిని ఆశీర్వదించేవారు. ఆ ఆశీర్వాదబలంచే భక్తులు పారమార్థిక ప్రగతి శీఘ్రమయ్యేడిది.

కావున దానము చేయుటచే ఆ దాత యొక్క యోగక్షేమములకు అధికంగా తోడ్పడునని తెలియుచున్నది. ఇలాంటి జ్ఞానరత్నములు ఎన్నెన్నో శ్రీసాయి సచ్చరిత్రము నందు చోటు చేసుకున్నవి. కోరికతో చదివిన వారి యోగక్షేమములను శ్రీసాయి ఆ భక్తుని భక్తికి మరియు శ్రీ సాయి దయాళుడు కనుక, కోరిన భక్తుని కోర్కెను సాయి తీరుస్తారు. కానీ శ్రీ సాయిసచ్చరిత్ర పఠించుట వలన కోరికలు తీరునని అనుకోవద్దు. శ్రీసాయి కరుణామూర్తి కనుక భక్తుని కోరిక తీర్చువారు. కానీ శ్రీసాయి సచ్చరిత్రను సాయి అనుమతితో పఠిస్తే పైన చెప్పిన అద్భుతవిషయాలు ఎన్నెన్నో బయటపడుతాయి. ఆ జ్ఞానరత్నములవలన శ్రీసాయిసచ్చరిత్ర పారాయణం చేయుటచే ఆ చదివిన వారి యోగక్షేమములకు అటువంటి జ్ఞానరత్నములు అధికంగా తోడ్పడుతాయి. ఇది అక్షర సత్యం.

“పితా హమస్య జగతో మాత ధాతాపితామహ

వేద్యం పవిత్ర మోంకార ఋక్ సాయ యజుర్వేచ ”

భగవద్గీతలో శ్లోకం చూసినట్లైన, “నేనీ ప్రపంచమునకు తండ్రిని, తల్లిని, పోషకుడను, తాతను, తెలిసికొనదగిన వస్తువును, పవిత్రము చేయువాడనున. ఓంకారమును నేనే. ఋగ్వేదము, సామవేదము, యజుర్వేదము కూడా నేనే” అని అన్నారు శ్రీకృష్ణ పరమాత్మ.

కావుననే పరమాత్మ సాయి ఈ ప్రపంచమునకు తల్లి మరియు తండ్రి కావుననే, కరుణ, ప్రేమ మరియు దయతో భక్తులు కోరిన కోర్కెలను తీరుస్తున్నారు. సాయి పోషకుడు. కావుననే వారిని నమ్ముకున్న భక్తులను పోషిస్తున్నారు. తెలసికొన దగిన వస్తువు అంటే శ్రీ సాయియే. ప్రణవనాదమైన, వేదములైన శ్రీసాయియే. శ్రీసాయి చెప్పిన జ్ఞానరత్నములు గ్రహించిన చాలు. ఇంకే గ్రంథములు, వేదములు తెలుసుకొనవలసిన అవసరము, చదువలేదనే బాధ పడ నవసరము లేదు. శ్రీసాయి సచ్చరిత్రములో లేనివి ఏవి? సర్వం కలవు. శ్రీసాయి అనుమతి ఇస్తే అంతరార్థం బయటపడుతుంది. కావుననే సాయిని ఆర్తితో కొలచి అనుమతిని కోరుదాం శ్రీ సాయి సచ్చరిత్ర బోధపడెవలనని.

అధ్యాయం 3

పైన చెప్పిన భగవద్గీత శ్లోకం పరిశీలించిన, శ్రీ కృష్ణుడు చెప్పిన శ్లోకార్థం అది. నేనీ ప్రపంచమునకు తండ్రిని, తల్లిని, పోషకుడును, ఓంకారమును నేనే, ఋగ్వేద, సామ మరియు యజుర్వేదము కూడా నేనే అను అన్నది శ్రీకృష్ణుడు కదా అని అనుకోవద్దు. “ఏకం పరమాత్మ” పరమాత్మ ఒక్కడే. రూపాలు మన కోసం మన ఇష్టానుసారంగా ఎన్నో ఆ పరమాత్మ దాల్చినారు. కాబట్టి ఆ శ్లోకం యొక్క అర్థాన్ని ఏ దేవుడి భక్తుడైన తీసుకొనవచ్చును.

పరమాత్మ ఓంకారమును నేనే, వేదము నేనే అన్నారు. అటువంటి సర్వం తానై యున్నప్పుడు అటువంటి సర్వం తానై యున్న పరమాత్మను కొలుస్తునప్పుడు ఇంక పవిత్ర చరితములు భక్తులు చదువు తున్నప్పుడు ఫలానా చరితములలో వేదములలో చెప్పినవి లేదా బీజాక్షరములు లేవని అనుకోవటం పొరబాటు. సర్వం తానై యున్న పరమాత్మ ఆ పరమాత్మ యొక్క చరితము చదువుతున్నప్పుడు ప్రత్యేకంగా అటువంటివి పవిత్ర చరిత్రములలో వుండనవసరం లేదు.

భగవద్గీతలోని శ్లోకము నందు తెలుసుకొనదగిన వస్తువును నేను అన్నారు పరమాత్మ. ఇదే మూలంగా తీసుకొనవలెను. కారణం ఏకం పరమాత్మ. పరమాత్మ ఒక్కరే రూపాలు ఎన్నో. శ్రీసాయి సచ్చరిములో కూడా సర్వం సాయి అని తెలుసుకొనినప్పుడు ఆ సర్వేశ్వరుడైన శ్రీసాయి సచ్చరితమును పఠిస్తున్నప్పుడు ప్రత్యేకంగా అవి, ఇవి లేవు అని చూడనక్కరలేదు. ఇది తెలియాలంటే పరమాత్మ సాయిని ఆర్తితో వేడాలి, అనుమతిని పొందాలి. దేనికి అనుమతి? శ్రీసాయి సచ్చరిములోని జ్ఞానరత్నాలు అర్థం కావాలని దానికి సాయి అనుమతి మరియు ఆశీర్వాదము వుండాలని సాయి ఆజ్ఞ ఐన ఇక అర్థం కానిది ఏదీ లేదు.

పరమాత్మ ఆజ్ఞ కానిదే చీమయైనా కుట్టదు అనేది అందరికి తెలిసిందే. ఏ పురాణములైనా లేదా చరితములైనా చదువు తున్న వారిని భగవంతుడు తప్పకుండా రక్షించెదరు. దీనికి నిదర్శనము శ్రీసాయి ఆజ్ఞచే కాకాసాహెబు దీక్షిత్ అనే భక్తుడు నిత్యము శ్రీ ఏకనాథ మహారాజ్‌గారి భాగవతము మరియు భావార్థ రామాయణము పారాయణము చేయుచుండెను. ఒకసారి హేమాడ్‌పంత్ కూడా పారాయణములో పాల్గొనెను. ఒక పెద్ద తేలు హేమాడ్‌పంతు భుజము పైన ఉన్న ఉత్తరీయముపై నుండెను. కానీ అది ఏమీ చేయలేదు. అది కూడా పురాణము వినుచున్నదా! అన్నట్లు కనిపించెను. పరమాత్మ ఆజ్ఞ లేనిదే చీమనైనను కుట్టదు అనేది ఋజువు అవ్వడమే కాక ఎవరు పురాణముల శ్రవణము చేసెదరో వారిని పరమాత్మ తప్పక రక్షిస్తారని కూడా ఋజువు అయినది. ఇందులో ముఖ్యమైన విషయం ఏమిటంటే, శ్రీసాయి ఆజ్ఞచే కాకాసాహెబ్ దీక్షిత్ అనే భక్తుడు నిత్యము భాగవత, రామాయణము పురాణములు చదువుచుండెను. శ్రీసాయి ఆజ్ఞ బలం చేతనే ఆ పురాణములో ఆటంకము అంటే తేలు వచ్చినను ఎవ్వరికి ఏమీ కాలేదు.

దీనిని బట్టి తెలిసింది ఒక పురాణము లేదా చరితము లేదా మరే ఇతర గ్రంథములు పారాయణము చేయువారిని ఆ గ్రంథ పఠన చేయువారు కోరిక కోరినను, లేకున్నను అటువంటి పురాణములు శ్రవణము చేయువారిని పరమాత్మ తప్పక రక్షిస్తారనేది అక్షరసత్యం. ఏ చరితములు పఠించువారికి ప్రతిఫలం నాశించ నవసరం లేదు. వారిని భగవంతుడు రక్షిస్తాడు.

భగవంతుడు సకల జీవులలో నివసించి యున్నాడనే సత్యం ఇంకొక నిదర్శనం శ్రీసాయ సచ్చరిత్రలో కనబడుతుంది. కాకాసాహెబు అనే సాయి భక్తుడు గదిలో వున్నప్పుడు ఒక పాము వచ్చెను. దానిని చంపుటకు ఇంతలో అనేకమంది వచ్చిరి. కానీ ఆ పాము తప్పించుకొనిపోయినది. దానికి ముక్తారామ్ అనే మరియొక భక్తుడు పాము తప్పించుకొని పోవుటచే మంచియే జరిగినదని అనగా హేమాడ్‌పంత్ అందుకు ఒప్పుకొనలేదు. పామును చంపుటయే మంచిదనెను. ఆ మరుసటి దినము శ్రీసాయి ఇట్లు పలికెను. "భగవంతుడు సకల జీవులందు నివసించుచున్నాడు. సకల ప్రాణులు భగవదాజ్ఞను శిరసావహించునని, ఈ జగత్తును నడిపించు

సూత్రధారి ఆ పరమాత్మయేనని వారి ఆజ్ఞనయైనగాని ఎవరు ఎవరిని ఏమీ చేయలేరు" అని శ్రీసాయి పలికినారు. దీనిని బట్టి యావత్ ప్రపంచము ఆ పరమాత్మపై ఆధారపడియున్నదని తెలిసింది. ఎవ్వరును స్వతంత్రులు కారు అనే సత్యం శ్రీసాయి బోధనలో బయటపడినది. అందుకే కాబోలు హేమాడ్‌పంత్ భుజముపై ఉత్తరీయముపై తేలు వున్నను అది ఏమీ చేయలేదు. కావున ప్రతి జీవిని ప్రేమించవలెను. అనసరమైన కలహములందు గాని, చంపుట యందుగాని పాల్గొనరాదు. అందరినీ రక్షించెది ఎవరో కాదు ఆ పరమాత్మ సాయే. శ్రీసాయిసచ్చరిత్రలో ఎన్ని జ్ఞానరత్నాలు బయటపడుతున్నాయో కదా! శ్రీసాయి సచ్చరిత్రములో లేనివి ఏవి?. కలహపడుట, నిందించుట, విమర్శించుట... ఇవి చాలా తేలికైనవి ఆచరించుటలో. కానీ శ్రీ సాయి చెప్పినట్లు ప్రేమించుట, కలహపడకుండుట, ఓర్చుకొనుట... ఇవి చాలా కష్టము ఆచరించుటకు. శ్రీ సాయి చెప్పినట్లు ఆచరిద్దాం ఇవి కూడా.

అధ్యాయం 4

నైవ వాచాన మనసా ప్రాప్తుం

శక్యోన చక్షుషా

అస్తీతి బ్రువతో న్యత్ర కథం

తదుపలభ్యతే –

కఠోపనిషత్తు

అర్థం : మాటల ద్వారానో, మనస్సు చేతనో, కళ్ళ మూలంగానో ఆ పరమ చైతన్యాన్ని పొంద సాధ్యం కాదు, ఉన్నది అని చెప్పే వ్యక్తి తప్ప దానిని మరెవరు పొందగలరు?

భగవంతుడు, ఆత్మ వంటి సత్యాలను సామాన్యమైన జ్ఞానంతో పొందలేము. అలాగే పుస్తకజ్ఞానం వంటి ఏ జ్ఞానం తోడ్పాటు లేకుండా సహజంగానే గ్రహించి ఎవరు భగవంతుని ఆకాంక్షిస్తాడో అతడే విజయం పొందుతాడు.

పైన చెప్పబడిన శ్లోకంను ఒకసారి పరిశీలించిన పరమచైతన్యం లేదా ఆత్మను తెలుసుకొనుట ఎంత అసాధ్యమో తెలుస్తుంది. ఆత్మజ్ఞానం ఎంతో పవిత్రమైనది, ఉన్నతమైనది మరియు ఆధ్యాత్మికంలో అది చరమస్థితిగా భావించవచ్చును. అటువంటి 'ఆత్మజ్ఞానం' గురించి శ్రీసాయిబాబాగారు వర్ణించారు. బ్రహ్మ జ్ఞానము లేదా ఆత్మసాక్షాత్కారమునకు యోగ్యత గురించి వర్ణించారు. శ్రీసాయి అందరికి తమ తమ జీవితములో బ్రహ్మమును చూడలేరు, దానికి యోగ్యత కావలననెను. అవి ఈ విధంగా నుండవలెనని శ్రీసాయి ఇలా చెప్పారు.

1. ఇతర సుఖములను లక్ష్యపెట్టరాదు.
2. ఇహ పర లోకములందు గల గౌరవములకు మరియు విషయములకు విరక్తి చెందవలెను.

3. దృష్టిని లోపలకు నుంచి లోనున్న ఆత్మపై ధ్యానముతో చూడవలెను.

4. మనస్సును చలింపకుండా చూడవలెను.

5. సరైన నడవడిక కల్గి యుండవలెను.

6. ఇష్టమైన వాని కంటె శ్రేయస్కరమైన వానివి ఎల్లప్పుడు కోరవలెను.

7. మనస్సును మరియు ఇంద్రియములను స్వాధీనమందుంచుకొనవలెను. తద్వారా విష్ణుపదమును చేరగలడు.

8. మనస్సు పావనము కానిదే ఆత్మ సాక్షాత్కారము పొందలేము.

9. స్వశక్తిచే ఆత్మసాక్షాత్కారము పొందుట కష్టం. కానీ ఆత్మసాక్షాత్కారము పొందిన ఇంకొక గురువు యొక్క ఆవశ్యకత ఉండాలి.

10. భగవంతుని కృప ఎంతో అవసరం.

శ్రీసాయిబాబాగారు సద్గురువు అని అందరికి తెలుసు. ఎప్పుడు జన్మించారో, అసలు ఎలా వచ్చారో తెలియదు. ఎప్పుడు ఆత్మావలోకనలో ఉండేవారు. ఎటువంటి వేదాలు, పురాణాలు, గ్రంధాలు, చరితలు, ఉపనిషత్తులు మొదలగున్నవి చదివినట్లు కనబడలేదు. కాని అన్ని భాషలు వారికి తెలుసు. వేదాలలోని సారాంశము, భగవద్గీతలోనివి, ఖురాన్, ఉపనిషత్తులు, పవిత్ర పురాణములలోని విషయాలు అన్ని వారికి తెలుసు. వారు సాక్షాత్తు భగవంతుడు. మానవుల కోసం, లోక కళ్యాణమునకై మానవ రూపం దాల్చిన మహనీయులు. ఇన్ని తెలిసినను నేను ఫకీరుడనని, అల్లామాలిక్ అని అనేవారు తప్ప వారు ఏనాడు బయట పడలేదు. శ్రీసాయి మానవ రూపంలో వచ్చారు కనుక వారు ఆత్మసాక్షాత్కారం పొందిన మహిమాన్వితుడు. నిజానికి వారే బ్రహ్మము. పైన చూపబడిన బ్రహ్మజ్ఞానమునకు గల యోగ్యతను పరిశీలించిన, అందు తొమ్మిదవదైన 'ఆత్మజ్ఞానము స్వశక్తిచే దానిని పొందలేరని ఆత్మసాక్షాత్కారము పొందిన గురువు అవసరము" అని శ్రీసాయి చెప్పారు. సద్గురువు సాయి కంటే యావత్ ప్రపంచములో మరెవరు ఉన్నారు? వారినే గురువుగా స్వీకరిద్దాం. శ్రీ సాయి సమాధి చెందినారు కదా! మరి మనకెలా బ్రహ్మజ్ఞానాన్ని లేదా ఆత్మసాక్షాత్కారం కలుగచేస్తారని అనుకోవద్దు! శ్రీసాయి ఆత్మసాక్షాత్కారానికి యోగ్యత గురించి పది విషయాలు దాచకుండా బోధించారు. శ్రీసాయిని వేడుకొని వారి అనుమతి పొందుదాము. శ్రీసాయి కృపకు లోనవుదాము. మరి ఇంత చక్కటి ఉన్నత స్థితియైన ఆత్మసాక్షాత్కారమునకు గల యోగ్యత గురించి శ్రీసాయి బోధనలను శ్రీసాయి సచ్చరిత్రము నందు ప్రకటించటం వలన ఒక్క సాయిభక్తులకే కాక మరే ఇతర దైవ భక్తులకైన ఉపయోగపడుతుంది. ఇంత కన్నా మించినది ఇంకేమి శ్రీసాయిసచ్చరిత్రములో కావాలి.

అధ్యాయం 5

శ్రీసాయిని కొలిచిన భక్తుల జీవితము మూర్తీభవించిన ఆనందముతో సాగిపోవుట తథ్యం. సాయి తమ భక్తులు చేయవలసిన పనుల ననేకమైనవి సందర్భానుసారంగా బోధించిరి. అందులో అతి ముఖ్యమైనది,

అన్నింటి కన్నా ఉన్నతమైనది ఆత్మసాక్షాత్కారము సంపాదించవలెనని వారి ఉద్దేశ్యము. అన్ని జన్మములలో మానవజన్మ ఎంతో పుణ్యం చేసికొనిన గాని లభ్యం కాదని, కావున మానవజన్మ నెత్తినవారు దాని సహాయముతో భక్తిని సంపాదించి జన్మరాహిత్యము కావాలనేది శ్రీసాయి కాంక్ష. ఆ జన్మ రాహిత్యమునకే శ్రీసాయి ఆత్మసాక్షాత్కారము సంపాదించవలెనని, అది సంపాదించుటకు గల యోగ్యత గురించి గత అధ్యాయములో శ్రీసాయి భక్తులు చేయవలసినవి ఏమిటో విశదీకరించబడినది. దీనిని బట్టి మానవజన్మ ఎత్తినవారు

1. బద్ధకించరాదు.

2. జాగ్రత్త వహించవలెను.

3. జీవితాశయమును ఎఱుగవలెను.

4. మోక్షమును సంపాదించవలెను.

5. నిత్యము సాయి కథలను, లీలలను శ్రీసాయిసచ్చరిత్రములో నున్న అద్భుత జ్ఞానరత్నాలను వాటిపై దృష్టిని పోనిచ్చి సారమును గ్రహించి తెలుసుకొనిన దానిని ఆచరణలో పెట్టవలెను.

6. మనస్సులో పగలు రాత్రి సాయినే జ్ఞప్తియందుచుకొనవలెను.

7. పై విధముగా అన్ని అవలంబించినచో శ్రీసాయిని చూడగలము. శ్రీసాయిని అవగాహనము చేసికొనుటచే మన మనస్సులోని చాంచల్యమంతయు పటాపంచలై పోవును.

8. తుట్టతుదకు జీవాత్మ పరమాత్మతో కలిసిపోవును.

శ్రీసాయిసచ్చరిత్రములో లేనివి ఏవి? మనకు తెలిసికొనే శక్తిని వున్నచో ప్రతి అక్షరములో శ్రీసాయి కనిపిస్తాడు. జ్ఞానం వినిపిస్తాడు. ఆనందాన్ని కురిపిస్తాడు. శ్రీసాయి సర్వజ్ఞుడు. వారి వాక్యము సత్యమైనది.

పరమాత్మ ఒక్కరే రూపాలు అనేకం. ఏక్ నిరంజన్ అన్నారు. రూపాలు అనేకం అయినా ఒకరు చేసిన పనులు ఇంకొకరికి తెలుసు. పరమాత్మ సర్వాంతర్యామి. ఒక్కరే వున్నా అన్ని చోట్ల వివిధ రూపాలలో వున్నారు. కాబట్టి సర్వం వారికి తెలుస్తుంది. దీనికి నిదర్శనం శ్రీసాయి సచ్చరిత్రలో ఒకటి వున్నది. ఒకసారి శ్రీసాయి తన భక్తుడైన రతన్‌జీని ఐదు రూపాయలు దక్షిణ కోరినప్పుడు, రతన్‌జీ ఆ పైకము ఇచ్చినప్పుడు శ్రీసాయి రూ. 1-2-0 మాత్రమే ఇమ్మని ఇంతకు పూర్వం రూ. 3-14-0 ముట్టినదనెను. రతన్‌జీ ఆశ్చర్యపడెను. ఎందుకంటే శిరిడీకి అతడు మొదటిసారి వచ్చాడు. మరి ఆ పైకం ఎట్లు శ్రీసాయికి ముట్టినదో తెలియలేదు. తరువాత రతన్‌జీ గ్రహించెను. అంతకు ముందు మౌలానా సాహెబు అనే మహాత్మునికి రతన్‌జీ రూ. 3-14-0 ఖర్చు పెట్టెను. కావున శ్రీసాయి సర్వజ్ఞుడని, వారిద్దరొక్కటేనని గ్రహించెను. దీనిని బట్టి పరమాత్మ ఒక్కరే. రూపాలు వేరు. ఒక దేవుడు గొప్ప, ఒకరు తక్కువ, ఒక చరితము గొప్పది, ఒక చరితములో కొన్ని లోపాలు, కొన్ని లేవు అని భేదాలు వలదు. ఏ సచ్చరిత్ర చదివిన పరమాత్ముడి గురించి చదువుతున్నాము అనే ఎరుక కలిగి వుండాలి. అప్పుడు ఏ భేదాభిప్రాయాలు రావు. శ్రీసాయి సచ్చరిత్రము అన్ని కోణములలో పరిశీలించిన ఎన్ని జ్ఞానరత్నములు కలవో తెలుస్తుంది. శ్రీసాయి సచ్చరిత్రలో లేనివి

ఏవి?

అధ్యాయం-6

గత అధ్యాయములు ద్వారా శ్రీసాయి పరమాత్మ అని తెలిసింది. కానీ వారెల్లప్పుడు తాము భగవంతుని సేవకుడనని చెప్పెడివారు. శ్రీసాయి నిజానికి అవతార పురుషులు. కానీ ఇతరుల వద్ద ఎట్లు ప్రవర్తింపవలెనో చూపినారు. కర్మలు ఎట్లు నెరవేర్చవలెనో తెలిపినారు. శ్రీసాయి సాక్షాత్తు పరమాత్మనైనను ఇతరులతో ఏ విషయములో నైనను పోటీ పడేవారు కారు. తన కొఱకు ప్రత్యేకమైనవి చేయమని వారి వద్దకు వచ్చిన వారిని కోరేవారు కాదు. శ్రీసాయి ఎవరిని నిరాదరించుట గాని, అవమానించుట గాని వారు ఎన్నడూ ఎరుగరు. అందరిలో శ్రీసాయి పరమాత్మను చూచెవారు. ఆ పరమాత్మయే సర్వాధికారి అని అనెడివారు.

పైన చూపబడిన శ్రీసాయి గుణగణములను పరిశీలించినచో, అవి అందరికీ సూచిస్తాయి. ఏ విధంగా నంటే శ్రీసాయి గుణము చూసి అందరూ ఆ విధముగా వుండాలి. అలవాటు చేసుకోవాలి. పైగా శ్రీ సాయి మనకోసం మన మందరం అలా ఉండాలని చూపుటకు ఆ పరమాత్మ శ్రీసాయి మానవరూపంలో వచ్చి మనకు బోధించటానికి అవతరించిన పరమపురుషులు.

శ్రీసాయి సాక్షత్తు పరమాత్మ అయినా వారు భగవంతుని సేవకుడనని అన్నారు. ఆ పరమాత్మయే అలా అన్నప్పుడు ఇక మనమెంత? మనం నిజంగా మనకు జన్మనిచ్చిన ఆ పరమాత్మకు సేవకులం. సేవకుడు అంటే సేవించే వాడని అర్థం. ఎవరిని ఆ భగవంతుడిని మనం ఆ భగవంతుని సేవకులమైనప్పుడు సేవించే ఆ భగవంతుణ్ని నిందించవచ్చునా? భగవంతుణ్ని భిన్నముగా, భేదముగా చూడవచ్చునా? ఒక్కడే ఆ పరమాత్మను వివిధ రూపాలు మనకోసం అవతరించిన వారిని భేదాభిప్రాయలతో చూడవచ్చునా? పరమాత్మ ఒక్కరేనైనను వివిధ పురాణములు, చరితములు వున్నప్పటికి ఆ చరితములను వేరుగా చూడవచ్చునా? వివిధ చరితములులో ఉన్నవేవో, లేనివేవో కనిపెట్టవచ్చునా? వద్దు! మనం సేవకులుగానే వుందాం. ఇతర దేవతల రూపాలను, వారెట్లు ప్రవర్తింతురో, ఏమి చేసెదరో, వాటిని గురించి ఆలోచించవద్దు. కేవలం మన పూర్వజన్మ సుకృతం వల్ల మహాత్ముల కథలను, లీలలను, చరితములు చదువుతున్నాము లేదా ఇతరుల ద్వారా వింటున్నాము. లేని యెడల వారి నామాన్ని కూడా పలుకలేము.

మరి మనమెందుకు ఇవన్ని మరచి ప్రవర్తిస్తున్నామో ఒక్కసారి ఆలోచించండి? దీనికి సమాధానము జీవుడు త్రిగుణాత్ముడు. సత్వ, రజ, స్తమో గుణములతో నిండియున్నాడు. ఈ మూడు గుణముల కలయికనే మాయ అని అందురు. ఆ మాయ కమ్ముటచేత పరమాత్మను మరియు తాను సేవకుడను సత్యాన్ని మరచి తానే శరీరమని, శరీరమే సత్యమని, కావున తానే అన్ని చేయుచున్నాడు అనే భ్రమ అనే గూడులో ఒక పురుగులా చిక్కుకుని వున్నాడు. ఇది విడువాలంటే గుణాతీతుడు కావాలి. సత్త్వగుణమును కూడా అధికమించాలి అంటే త్రిగుణాలకు అతీతుడవ్వాలి. అప్పుడే శ్రీసాయి చూపిన గుణములను పాటించినవాడు అయ్యెదడు. శ్రీ సాయిసచ్చరిత్రలో ఎన్ని అద్భుత విషయాలు దాగి వున్నవో కదా! మరి ఆ విధముగా చిక్కుకొని వున్న జీవులమైన మనకు విముక్తి ఏది? ఉన్నది విమోచనమునకు మార్గము ఒక్కటే అదే శ్రీసద్గురు సాయి పాదముల యందు భక్తి కలిగివుండాలి. శ్రీసాయిని సర్వశ్య శరణాగతి వేడాలి. అప్పుడే శ్రీసాయి

తన భక్తుడిని తమ నైజములోనికి మార్చెదరు.

అధ్యాయం-7

గత అధ్యాయములో శ్రీ సాయిని సర్వశ్యశరణాగతి వేడాలని, అలా వేడిన భక్తుడిని శ్రీసాయి తమ నైజములోనికి మార్చెదరని చెప్పాము. అలా శరణు కోరిన వారిని శ్రీసాయి ఆ జీవి ఎంత దూరమున నున్నప్పటికీ, 1000 క్రోసుల దూరమున నున్నప్పటికి, పిచ్చుక కాళ్ళకు దారము కట్టి ఈడ్చినట్లు అతనిని లాగెదరు శ్రీసాయి. ఏ జీవి తన చేతులు కేవలం శ్రీసాయిని ఆర్తితో పిలుచుటకు, శ్రీసాయి సేవకై మరియు శ్రీ సాయి పాదములను తాకి భక్తితో సర్వశ్యశరణాగతి వేడెనో ఆ భక్తుని చేతులను శ్రీ సాయి ప్రేమతో తోముట ప్రారంభించెదము. అనగా గురుశిష్యుల ఒండొరులు సేవ చేసికొనుట ప్రారంభమగును. దీనికి నిదర్శనముగా శ్రీసాయి సచ్చరిత్రలో కలదు. ఖపర్డే భార్య శ్రీసాయికి భక్తురాలు. ఆమె ఏడు మాసములు శిరిడీలో వుండెను. ప్రతి రోజు సాయిని శరణాగతితో నైవేద్యము స్వయంగా తెచ్చుచుండెను. శ్రీసాయి ఆ నైవేద్యమును ఎంతో ప్రేమతో స్వీకరించుటయే గాక ఆమె శ్రీసాయి కాళ్ళను వత్తినప్పుడు, శ్రీసాయి తమ కాళ్ళను వత్తుచున్న ఆ భక్తురాలి చేతులను శ్రీసాయి పరమాత్మనైనను తోముట ప్రారంభించెను. అనగా భగవంతుడును, భక్తురాలును ఒకరికొకరు సేవ చేసికొనుట జరిగెను. గత అధ్యాయములో భక్తుడు భగవంతునికి సేవ చేయవలెనని తెలుపబడినది. ఆ సేవ స్వచ్ఛమైనదై, కల్మషం లేనిదై, సంకోచ రహితమై, భక్తి ప్రేమ విశ్వాసములు కల్గివున్నప్పుడు ఆ పరమాత్మ తన భక్తుడి సేవ మెచ్చినపుడు స్వయముగా ఆ భగవానుడే ఆ సేవకుని సేవకు ముగ్ధుడై ఆ సేవకుని చేతులను భగవానుడే స్వయముగా తన చేతితో భక్తుడి చేతులను తీసుకుని తోముట ప్రారంభించెదరు. ఐతే భక్తుడి కర్మ కర్తృత్వ భోక్తుత్వ రహితమై సర్వం ఆ భగవంతుని పాదములకు సమర్పించినప్పుడే జరుగుతుంది. శ్రీసాయి సచ్చరిత్రలోని ఆ చిన్న సంఘటన చూస్తే అందులోని సాయిబోధన ఎంత దాగియున్నదో తెలుస్తుంది. అలాంటి సందర్భములలో భగవంతుడు తన భక్తుడిని శక్తిని ఆ పరమాత్మ స్పర్శవలన ప్రసాదిస్తాడు. మరియు గురు శిష్యులకు గల సంబంధము మరియు వారిరువురి పరస్పర ప్రేమ ఎలా ఉన్నదో తెలుస్తుంది. శ్రీ సాయినాథుడు వేదజ్ఞానియందు, ఆత్మసాక్షాత్కా విద్యయందు వారు పారంగతులు అగుటచే శ్రీసాయిని సద్గురువు అని అనెదరు. శ్రీసాయి అంటేనే అంతము లేనివాడు అనగా అనంతుడు. శ్రీ సాయి సర్వజీవుల యందు నివసించువాడు. అనగా సర్వాంతర్యామి. అలాంటి విశేష రూపుడు శ్రీసాయి. భగవంతుని ఎన్నో రూపాలలో ఒకటైన శ్రీసాయి రూపాన్ని కొలిచే జీవులు మరియు శ్రీసాయి సచ్చరితయును పఠించే జీవుడు ధన్యులు. వారికిక ఏ కోరికలతో పనిలేదు. ఒక్క శ్రీసాయిని కొలుచుట మరియు శ్రీసాయిని గురించి చదువుట తప్ప.

శ్రీ సాయి వేదజ్ఞాన యందు, ఆత్మ సాక్షాత్కార విద్యయందు నిపుణులగుటచే సద్గురువని పిలువుటకు సమర్థులు. ఇక ప్రత్యేకమైన వేదములు, ఉపనిషత్తులు, పురాణములు, ఇలాంటివి తెలుసుకొనక పోయినను

శ్రీసాయిని తలచి నమస్కరిస్తే చాలు సర్వం తెలిసి, ఆత్మానందం కలుగుతుంది.

అధ్యాయం-8

శ్రీసాయి సర్వాంతర్యామి అని, అనంతుడని, సచ్చిదానంద సద్గురువులని సకల జీవుల నందు పరమాత్మ నివసించువాడని బోధించిన దైవం శ్రీసాయి. వారు అతీతులు కావుననే అన్నిటిని సమంగా చూసేవారు. అన్నింటిని సమంగా చూసే మనస్తత్వం ఉంటే ఏదీ లోపంగాని, భేదం గాని కనిపించదు. అసలు భేదాభిప్రాయాలు వుండవు. విమర్శలకు చోటు నివ్వదు కూడా. పరమాత్మ సాయి అతీతులు కావుననే వారికి కుల మత భేదము లుండవు. అందరూ వారికి సమానులే. దీనికి నిదర్శనముగా శ్రీసాయి, శ్రీరామనవమి నాడు ఉరుసు ఉత్సవము జరుపుటకు అనుమతి ఇచ్చినారు. వారి ఉద్దేశ్యం హిందూ మహమ్మదీయుల సమైక్యతా భావం కోసం అలా చేసేవారు. శ్రీ సాయి సాక్షాత్తు భగవానుడనే నిదర్శనమూ కూడా ఆ ఉత్సవ సందర్భములో చూపెను. ఉప్పునీటి బావిలో శ్రీసాయి పువ్వులు వేసెను, ఆ ఉప్పునీరు మంచి నీళ్ళుగా మారిపోయనవి. శ్రీసాయి పరమాత్మయే అని ఋజువైనది. అటువంటి పరమాత్మ సాయి పైన చెప్పిన మనస్తత్వం చూసి మనము కూడా మన మనస్తత్వాన్ని సాయి చూపిన మార్గంలో అవలంభిస్తే మనకు కూడా ఏ భేదాభిప్రాయాలు వుండవు. విమర్శించిన వలెననే ఆలోచనలు రావు. అందరిలో భగవానుడిని చూసే అలవాటు వస్తుంది. సర్వ దేవుళ్ళు ఒక్కరే నన్న అభిప్రాయం వస్తుంది. ఏ చరితములు చదివిన విమర్శించే ఆలోచన రాదు.

శ్రీ సాయి తన భక్తుల శ్రేయస్సుకై వారి అభయహస్తము నుండి జాలువారిన అమృత ఆశీస్సులు ఎన్నో వున్నవి. అందులో ఇవి ముఖ్యమైనవి.

1. నా యందే మనస్సు నిలుపుము.

2. భక్తిశ్రద్ధలతో నన్నే ఆరాధించుము.

3. అన్నవస్త్రములకై ప్రయాస పడవద్దు.

4. నీకేమైనా కావలసిన భగవంతుడిని వేడుకొనుము.

5. కీర్తి ప్రతిష్ఠలకై ఆరాటం వలదు.

6. పరమాత్ముని వద్ద మన్ననలు కొఱకు భగవానుని కరుణ కొఱకు ప్రయత్నించుము.

7. మనస్సునందు ఇష్టదైవము యొక్క ఆకారమును నిలుపుము.

8. సమస్త ఇంద్రియములను, మనస్సును పరమాత్మపై మరియు ఆ పరమాత్ముని ఆరాధన కొరకే నియమించవలెను.

9. ఇతరముల వైపు మనస్సును పోనివ్వరాదు.

10. నన్నే జ్ఞప్తియందుంచుకొనుము.

11. మనస్సు సరియైన సాంగత్యములో నుంచవలెనన్న, పైన చెప్పిబడిన పది విషయాలు అవలంబిస్తే చాలు.

శ్రీ సాయి వారి భక్తుల కొఱకు ఎన్ని ముఖ్యమైన విషయాలు ఎటువంటి రహస్యం లేకుండా, పక్షపాతం లేకుండా వారి భక్తుల నుద్దేశించినదనే కాకుండా ఏ సాధకుడకైనను వారి యొక్క శ్రేయస్సుకై శ్రీసాయి ఇలాంటి అభయ ప్రధాన వాక్యము లెన్నెన్నో చెప్పినారు. అటువంటి వాక్యములను లేదా బోధనలను శ్రీసాయి సచ్చరిత్రలో రచయిత శ్రీ హేమాడ్‌పంతుగారు స్వయంగా ఆ పరమాత్మ సాయి అనుమతిని తీసుకొని రచయిత తాను నిమిత్తమాత్రుడిగా వుండి, స్వయంగా శ్రీసాయే రచించుకొని, బోధించిన గ్రంధము, పరమ పవిత్రమైన సచ్చరిత్రము శ్రీసాయి సచ్చరిత. అందులో ప్రతి అక్షరం సాయి చెప్పినది, రాసినది. కావున ఆ చరితమును పరమపవిత్రముగా తలచి తరిద్దాం. శ్రీ హేమాడ్‌పంత్‌గారు మహనీయులు, పుణ్యాత్ములు. వారి జీవితం ధన్యం. వారికి మనస్ఫూర్తిగా నమస్కరించుట మన కనీస ధర్మం. వారి వలననే శ్రీ సాయిసచ్చరిత్ర వంటి మహాగ్రంధం శ్రీసాయి ఆశీస్సుల వల్ల వచ్చినది. ఎటువంటి సంకోచాలకు తావివ్వవద్దు. విమర్శించవద్దు. శ్రీసాయి సచ్చరిత చదువకపోయిన, ఆ సచరిత్ర ఇంట్లో వున్నా చాలు సాక్షాత్తు శ్రీసాయి ఉన్నట్లే. ఇది అక్షర సత్యం, మరువకండి.

అధ్యాయం-9

సాధారణంగా యోగులెప్పుడు వైరాగ్యముతో వుండెదరు. అందుకే వారికి మెప్పులన్నా ఒకే రకంగా, ఎవరైనా దెప్పినను ఒకే రకంగా వుండెదరు. సమదృష్టి, శాంతియుతం మరియు మితభాషులై వుండెదరు. తక్కువ మాట్లాడుతూ ఎక్కువ వినటం వాళ్ళ నైజం. ఎల్లప్పుడు వైరాగ్యముతో వుంటారు. శ్రీసాయి అని అనగానె అందరికి గుర్తు వచ్చెడివారు దక్షిణ తీసుకునేవారని, ఊదిని వచ్చినవారికి ఇచ్చేవారని, చూచేవాళ్ళకి అలా అనిపించినా నిజానికి అందులో అంతరార్థం వేరు. ధర్మము చేయుటకు ధనము ఉపయోగించవలెనని ఆ ధనాన్ని సొంతమునకు వాడుకొనిన అది వ్యర్థమగునని శ్రీసాయి భావన. ధనమును పొందవలెననిచో దానిని ప్రస్తుతము ఇతరుల కివ్వటమే సరియైన మార్గము. దక్షిణ ఇచ్చినచో వైరాగ్యము పెరుగునని దాని వలన భక్తి మరియు జ్ఞానము కల్గునని శ్రీసాయి బోధించిన అంతరార్థం అందుకే శ్రీసాయి వారి వద్దకు వచ్చినవారిని దక్షిణ అడిగేవారు. శ్రీసాయి సర్వం వారే చేయుచున్నను దేనియందు అభిమానము వుంచలేదు. ఎవరైనను వారిని గౌరవించినను, గౌరవించకున్నను, నమస్కరించినను, నమస్కరించక పోయినను, దక్షిణ ఇచ్చినను, ఈయకున్నను వారికి అందరు సమానులే. అలా అని శ్రీసాయి ఎవ్వరిని అవమానించలేదు. అలా అని శ్రీసాయిని పూజించినందుకు శ్రీసాయి గర్వించెడివారు కాదు. వారిని పూజించలేదని విచారించేవారు కాదు. ఇక అలాంటప్పుడు శ్రీసాయిని ఎవరైన ఇప్పుడు విమర్శించిన, నాబోటి వాడు శ్రీసాయిని పొగుడుతు ఇలాంటివి వ్రాసిన శ్రీ సాయి ఒకే రకంగా ద్వంద్వాతీతులుగా వుంటారు. ఇలాంటి గుణగణములను చూసి మనమందరము కూడా నేర్చుకొని శ్రీసాయిమార్గంలో వుందాము.

శ్రీ సాయి వచ్చిన వారికి ఊది ఇచ్చేవారని అందరికి తెలుసు. కాలిన కట్టెల నుండి వచ్చిన కాష్ఠమునే ఊది అని శ్రీసాయి ఆశీస్సులతో ఇచ్చిన ఊది ఒక దివ్యౌషధంగా పనిచేసి ఎన్నో రోగాలు అప్పుడు మరియు ఇప్పుడు కూడా నయమవుతున్నాయి. కానీ అందులో అంతరార్థం మరియొకటి కూడా వున్నది. శ్రీసాయి ఊది అన్ని వ్యాధులకు దివ్య ఔషదంగా పనిచేస్తూ వ్యాధులు నయమై తిరిగి రోగులు బ్రతుకుచున్నను, మరొక అంతరార్థం ఏమిటంటే మానవుని జన్మ అశాశ్వతమని, ఎదో ఒక రోజు శరీరము వదలవలెనని, అదే శరీరం కాలి బూడిదగునేది గుర్తుంచుకొనవలెనని శ్రీసాయి భావన ఆ వైరాగ్యమును సిద్ధింపచేసుకోవాలి. అప్పుడే అశాశ్వతమైనది శరీరము. కావున దానిపై మమకారం, బంధము వలదని తెలుస్తుంది. అందుకే శ్రీసాయి వారి వద్దకు వచ్చినవారికి ఊది ఇస్తూ వుండేవారు. శ్రీ సాయి బోధించిన జ్ఞానరత్నాలు ఒకటా, రెండా... ఎన్నెన్నో అనంతుడైన శ్రీసాయిని గురించి ఎన్ని చెప్పగలం. అసలు వారి చరితమునకు అంతము లేదు. అటువంటి శ్రీసాయి సచ్చరితములో లేని ఏవి? అన్ని ఉన్నాయి. సాక్షాత్తు ఆ పరమాత్మ శ్రీసాయే ఉన్నారు. వారి జీవిత చరిత్ర వున్నది. ఎంతో తెలుసుకునేవి శ్రీసాయి సచ్చరితములో వున్నాయి. ఐనా పరమాత్మ సర్వాంతర్యామి అటువంటి సర్వవ్యాపి అగు పరమాత్మ ఒక పవిత్ర గ్రంధములలో, చరితములలో బీజాక్షర రూపముల పరిధి వరకే గీటు గీసుకొని ఉండరు. బీజాక్షరములు ఫలానా చరితములలో ఉన్నను, లేకున్నను ఆ చరితములను విమర్శించక ఆ పరమాత్మ సర్వవ్యాపి అని మరువవద్దు. శ్రీసాయిని ఫలాపేక్ష లేకుండా సేవ చేసుకొనే వాళ్ళకి సాయి ఆశీస్సులు తథ్యం. తద్వారా జ్ఞానరత్నములు శ్రీసాయి సచ్చరిత్రములో

దాగి వున్నవి, అర్థం చేసుకునే శక్తి కలుగుతుంది. శ్రీసాయి చెప్పినవి అర్థమవుతాయి. వారి గుణగణములను మార్గముగా తీసుకుని ఎవ్వరిని బాధ పెట్టుటకాని, మాట అనుటగాని, నిందించుట గాని, విమర్శించుట గాని జరుగదు. మన జీవితంలో ఒక అడుగు ముందుకు వేయాలన్నా శ్రీసాయి సచ్చరితము మన చేతిలో వుండవలసిందే. ఆ పరమాత్మ సాయి ప్రతిభక్తునికి శ్రీసాయిసచ్చరిత్ర రూపమున మార్గదర్శకుడై ప్రత్యక్షంగా వున్నారు. కనిపించే మార్గదర్శకుడు కనిపిస్తున్నా ఇంకా శ్రీసాయి కనిపించటం లేదని, పిలిస్తే పలుకుట లేదని అని అనుకోవద్దు. ప్రత్యక్షంగా శ్రీసాయి సచ్చరిత్రరూపములో నున్న శ్రీసాయి మని అందరికి మార్గదర్శకుడు మరువవద్దు.

సర్వేజనాః సుఖినో భవంతు

లోకా సమస్తా సుఖినో భవంతు

- కోటంరాజు శ్రీనివాసరావు

17-1/17, పీర్జాదిగూడ,

ఘటకేసర్ మండల్, రంగారెడ్డి జిల్లా

హైద్రాబాద్ - 500 098

సెల్: 9346823570

8978307143